1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం ఆగస్టు 27, 2024 www.navatelangana.com

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

రూ.44వేల నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. పేకాడు తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.44వేల 980 నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వేల్పూర్ పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పేకాటరాయుళ్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

క్రమంగా పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటిమట్టం

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం ప్రాజెక్టుకు 24,073 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ప్రధాన కాలువలకు సాగు అవసరాల కోసం 3822 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5 టీఎంసీల)కు గాను ప్రస్తుతం 1084.1 అడుగుల(56.983 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 1090.60 అడుగుల(78.868 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి మంగళవారం వరకు ప్రాజెక్టుకు 58.212 టీఎంసీల నీరు వచ్చి చేరగా.. 9.76 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు.



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

అర్హులైన రైతులందరికీ
రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

29న మండలాల్లో ఆందోళనలు జయప్రదం చేయండి : సీపీఐ(ఎం) పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అర్హులైన రైతులందరికీ షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులకు రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని లేకుంటే మరింత రైతుల్లో ఆందోళన పెరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేయటానికి నిధులు రూ.31వేల కోట్లు అవసరమని ప్రకటించి, రూ.18 వేల కోట్లు విడుదల చేయటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం పెట్టిన నిబంధనలు కూడా ఆటంకంగా ఉంటాయని ఆయన అన్నారు. చిన్నచిన్న కారణాలతో పెద్దమొత్తంలో రైతులు రుణమాఫీకి దూరమైయ్యారని తెలిపారు. పలు చోట్ల బ్యాంక్ అధికారులు, సొసైటీ అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కువ సంఖ్యలో రైతులు నష్టపోయినట్టు తెలిపారు. సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకున్నా.. ఆలస్యంగా నమోదు చేయడంతో పలు బ్యాంకులు, సొసైటీల పరిధిలో రైతులకు రుణమాఫీ కాలేదని, అధికారుల తప్పిదాలతో రైతులను రుణమాఫీ చేయకపోవడం సరికాదని అన్నారు. అలాంటి వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతులందరికీ రుణమాఫీ చేయని యెడల రైతుల పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుందని స్పష్టం చేశారు. అందుకోసం 29న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రుణమాఫీ కానీ రైతులందరూ 29న జరిగే మండల ధర్నాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు పి.వెంకటేష్, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణ

- షాప్‌ల సగం వస్తువులు.. ఫుట్‌పాత్‌పైనే
- ఫుట్‌పాత్‌కు సైతం కిరాయి వసూలు చేస్తున్న పలువురు షాప్‌యజమానులు
- రోడ్డుమీదే నడుచుకుంటూ ఇక్కట్లు పడుతున్న పాదాచారులు
- పట్టింపులేని మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

బాన్సువాడ పట్టణం.. నిత్యం రద్దీ ఉండే మున్సిపాలిటీ. అటు మహారాష్ట్ర, కర్నాటక ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎల్లప్పుడూ బాన్సువాడ కిటకిటలా డుతుంది. అయితే బాన్సువాడకు వచ్చే ప్రజల సౌకర్యార్థం నడిచేందుకు వీలుగా ప్రధాన రహదారులపై ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. కానీ పలువురు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని తమ వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు. వారి దుకాణాలకు సంబంధించిన వస్తువులన్నీ ఫుట్‌పాత్‌లపైనే పెడుతుండటంతో ఫుట్‌పాత్‌లపై నడిచేందుకు వీలు



ఫుట్‌పాత్ కనపడకుండా వస్తువులు పెట్టిన పలువురు దుకాణాదారులు



నడిచేందుకు వీలులేకుండా ప్రచారం బోర్డులు సైతం ఏర్పాటు

లేకుండా పోయింది. మరికొంత మంది వ్యాపారులు ఒక అడుగు ముందుకేసి చిన్నచిన్న వ్యాపారాలకు తమ షాప్ ముందు ఉన్న ఫుట్‌పాత్‌లను కిరాయికి సైతం అందజేస్తుండటం గమనార్హం. చోటామోటా లీడర్లు ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ అధికారులు మాత్రం వీటిని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇబ్బందులకు గురవుతున్న పాదచారులు

పాదాచారులు కోసం మున్సిపాలిటీ వారు ఫుట్ ఫాట్ లను ఏర్పాటు చేసింది. నడుచుకుంటూ వెళ్లేవారి వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేశారు. అయితే పలువురు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్నారు. వారి వ్యాపారాలకు సంబంధించిన వస్తువులన్నీ ఫుట్‌పాత్‌లపై పెడుతుంటే.. ప్రజలకు నడుచుకుంటూ వెళ్లే వీలులేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు నడుచుకుంటూ వెళ్లేందుకు రోడ్లనే ఆశ్రయిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.



ఫుట్‌పాత్‌పైనే ఓ షాపింగ్‌మాల్ స్వాగత తోరణాలు

కిరాయికి ఫుట్‌పాత్‌లు

కొందరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తుంటే.. మరికొందరు ఒక అడుగు ముందుకేసి ఫుట్‌పాత్‌లను కిరాయికి ఇస్తున్నారు. తాము పుట్టి పెరిగింది ఇక్కడే, లక్షలు పెట్టి షట్టర్‌లు కొన్నాం మా షట్టర్ ముందు కాళీ స్థలం మాదే అంటున్నారు. ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌పై నాలుగు చక్రాల తోపుడు బండికి సైతం కిరాయికి ఇస్తున్నారు. అక్కడ ఎవరు ఎలాంటి వ్యాపారం నిర్వహించాలన్న ముందుగా వారిని సంప్రదించాలి. లేదంటే బెదిరింపులకు గురిచేస్తారు. వారి షాపు ముందుండే ఫుట్‌పాత్‌పై తినుబండారాలు మొదలుకొని టీ కొట్టు పెట్టుకునే చిరు వ్యాపారుల వద్ద నుండి సుమారు రోజుకు 200 రూపాయల నుండి 1 వెయ్యి రూపాయల వరకు అద్దెకిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికారులను ఎవరూ రాకుండా తాము చూసుకుంటామని చెబుతుండటం గమనార్హం. అయితే వీరికి అధికారులకు మధ్య సమన్వయం కలిసి రావడంతో వారి వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోడ్లపైనే వాహనాలు, పార్కింగ్ , వ్యాపారాలు

బాన్సువాడ బస్టాండ్ నుంచి బస్ డిపో వరకు , బస్టాండ్ నుంచి పాత మున్సిపల్ ఆఫీస్ వైపు పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాతులు అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఇష్టారాజ్యంగా రోడ్లపై వ్యాపారాలు, చిరు వ్యాపారులు నిర్వహిస్తుండటంతో రహదారిపై అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేయడం , ఫుట్ పాత్ లపై కోచింగ్ సెంటర్లకు సంబంధించిన బోర్డ్ లు పెట్టడం వల్ల రోడ్లపై వెళ్లే వాహనాలు నిలిచిపోయి , ట్రాఫిక్ సమస్యగా మారుతోంది. దీంతో అటుగా వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్న వారిపై అధికారుల చర్యలు తూతూమంత్రంగా ఉంటున్నాయి.

హై డోస్ ఇంజక్షన్‌తోనే
ఇద్దరు పిల్లలు మృతి

- భూంపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లి గ్రామంలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంటిటికీ తిరిగి వారి పరిసరాలను పరిలించగా కొందరి ఇండ్ల వద్ద నీటి నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. భూంపల్లి గ్రామంలో చనిపోయిన చిన్నారులకు డెంగ్యూ లేదని తెలిపారు. రన్ విత్(9) మనుశ్రీ (12) హై డోస్ ఆర్. యం.పి ఇంజక్షన్ వలనే మృతి చెందినట్లు డాక్టర్ ఆస్మా అఫ్షిన్ తెలపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, డీఎల్‌పీవో శ్రీనివాస్, డాక్టర్ మారుతి, శ్రీనివాస్, యస్.యచ్. ఓ నాగరాజు, ఎ.ఎన్ యం లు జ్యోతి లలిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరో రూ.45 లక్షలు వెచ్చిస్తే.. 'డబుల్' పూర్తి

- డబుల్ బెడ్ రూం ఇండ్లు పరిశీలించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు సూచించిన అధికారులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



డబుల్ బెడ్ రూం నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే..



రైతురుణమాఫీపై అధికారులతో సమీక్ష

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి జరుగుతున్న నిర్మాణ పనుల గురించి ఆరా తీశారు. త్వరలో కరెంటు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపా యాల పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా సుమారు 45 లక్షల నిధులు కావాలని అధికారులు కోరగా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్‌ను తక్షణమే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకత వకలు జరగకుండా అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ, డీఈ, మున్సిపల్ అధికారులు, సంబంధిత కాంట్రా క్టర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ జెడ్పిటిసి గయాజోద్దీన్, తిరుపతి, కుడుముల సత్య నారాయణ, వెంకన్న, శ్రీనివాస్, గోపి, సతీష్ పాల్గొన్నారు.

రుణమాఫీపై వ్యవసాయ అధికారులతో మీటింగ్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సోమవారం నాడు ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రుణమాఫీ కాకుండా మిగిలిన రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- పలువురు ప్రయాణికులకు గాయాలు



గాయపడ్డ ప్రయాణికులు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కామారెడ్డి- ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పై హాజీపూర్ గ్రామ సమీపంలో కామారెడ్డి నుండి ఎల్లారెడ్డి మీదుగా నిజాంసాగర్ వెళు న్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి చెట్టును ఢీ కొన్న ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉండగా ఈ ప్రమాదంలో సుమారు 15 మంది ప్రయాణికులకు గాయాలు కావడంతో క్షతగాత్రులని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అదే సమయంలో ఎల్లారెడ్డి పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రమాద సమాచారం తెలియడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

రైతులకు బాసటగా నిలవాలి

- రుణమాఫీ బాధ్యత వ్యవసాయాధికారులు చేపట్టాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

రైతులకు బాసటగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయ ముఖ్య సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కోటగిరి ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పొతంగల్ మండల్ సుంకిని గ్రామానికి చెందిన గైక్వాడ్ హనుమంతు సోమవారం రాష్ట్ర వ్యవసాయ ముఖ్య సలహాదారులు, మాజీ స్పీకర్, స్థానిక శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ రైతులకు బాసటగా నిలవాలని రైతుల కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని సూచించారు. ఎల్లవేళలా రైతుల అభివృద్ధికి చైర్మన్, పాలకవర్గ సభ్యులు పాటుపడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ భరోసా రైతులకు ఎంతో బాసటగా నిలిచిందని, రాష్ట్ర వ్యవసాయ ముఖ్య సలహాదారుగా నియమించడం ఆనందదాయకమని అన్నారు. రైతుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేసిన గైక్వాడ్ హనుమంతు మాట్లాడుతూ.. తన పదవికి తన వంతు న్యాయం చేస్తానని ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్మన్‌గా కులకర్ణి అనిల్ కుమార్, పాలకవర్గ సభ్యులుగా అల్లం శ్రీనివాస్, కూచి సిద్దు, గంటా శ్రీకాంత్ తదితరులు ప్రమాణ స్వీకారం



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి



హాజరైన పలువురు

చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు శంకర్, శంకర పటేల్, మాజీ జెడ్పిటిసి కో ఆప్షన్ సిరాజుద్దీన్, మాజీ ఎంపీపీ గంధపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీ బాధ్యత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చేపట్టాలి..

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయశాఖ అధికారులతో కోటగిరి రైతు వేదికలో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు సమక్షంలో నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలని, కానివారి డాటా సేకరించి, వారికి న్యాయం చేసే వరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నిరంతరం శ్రమించాలన్నారు. ఏ కారణాల చేత వారి రుణమాఫీ కాలేదో తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్ రైతుల రుణమాఫీ కొరకు వెళ్ళినప్పుడు నో డాటా ఫౌండ్ అని వచ్చినట్లు, ఎందువలన రుణమాఫీ కాలేదో తెలుసుకోవాలని ఆదేశించారు. కొన్ని బ్యాంకులవారు అసలు, వడ్డీ రుణమాఫీ అయినప్పటికీ వడ్డీ కట్టాలని ఒత్తిడి తెచ్చినట్లుగా పలు ఫిర్యాదులు అందినట్లు పోచారం తెలిపారు. ఈ విషయంపై బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని పేర్కొన్నారు. 2018 డిసెంబర్ నుంచి 2023 వరకు కెనరా బ్యాంక్ సిండికేట్ బ్యాంకులో రుణం తీసుకున్న వారు రుణమాఫీ అయిందని, 2018 కన్నా ముందు రుణం తీసుకున్న వారు రుణమాఫీ కాలేదని రైతులు వారి ఆవేదనను తెలియపరిచారు. రెండు లక్షలపైన రుణం ఉన్నవారికి కూడా ఒకేసారిగా 2లక్షల రూపాయలు మాఫీ చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రైతులు కోరారు. కొత్తపల్లి, ఎత్తొండ సొసైటీ పరిధిలో రుణమాఫీ విషయంలో కొన్ని అవకతవకలు తమ దృష్టికి వచ్చాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలాల వారీగా ఎంత మంది రైతులకు, ఎన్ని కోట్ల రూపాయలు రుణమాఫీ అయిన సమాచారం అధికారుల దగ్గర లేకపోవడంతో పోచారం శ్రీనివాస్‌రెడ్డి కొంత అసహనానికి గురయ్యారు. రాబోయే పది రోజులలో సరైన సమాచారంతో మరొక సమావేశం నిర్వహిస్తానని రైతులకు ఎటువంటి నష్టం జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. అర్హులైన రైతులకు 100శాతం రుణమాఫీ అయ్యేవరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులదే పూర్తి బాధ్యత అని పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. పాత్రికేయుల సమావేశం నిర్వహించి రైతు వేదికలో పలానా సమయం నుండి పాలన సమయం వరకు రైతుల వివరాలు స్వీకరించాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించారు. రైతుల పట్ల బ్యాంకులో అధికారులు తమాషాలు చేయొద్దని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కోటగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు
సహాయ ఉపకరణాలు పంపిణీ

- 27, 28, 29 తేదీల్లో శిబిరాలు
- మూడేళ్లుగా లబ్దిపొందనివారు అర్హులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

దివ్యాంగులకు సహాయ ఉపకరణములు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి షేక్ రసూల్ బి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయుటకు మహిళా శిశు దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ, అలింకొ సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ శిబిరములు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని మూడు డివిజన్లో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27న ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆలూరు ఆర్మూర్ అర్బన్, రూరల్, నందిపేట్, జక్రాన్‌పల్లి, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, భీమ్‌గల్, ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, బాల్కొండ మండలాల వారికి నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 28న బోధన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెంజల్, ఎడపల్లి, సాలుర, బోధన్, మోస్రా, రుద్రూర్, వర్ని, చందూర్, కోటగిరి మండలాల వారికి నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 29న నిజామాబాద్ పట్టణంలోని బస్టాండ్ దగ్గర గల హరిచరణ్ మార్వాడి ఉన్నత పాఠశాలలో నవీపేట్ నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, మాక్లూర్, డిచ్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి, ఇందల్‌వాయి, మోపాల్ మండలాల వారికి నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో పొందే సదుపాయాలు, అర్హతలు శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిళ్లు, మూడు చక్రాల రిక్షా, సంక కర్రలు చేతి కర్రలు మొదలైనవి ఇస్తారని పేర్కొన్నారు. బధిరులకు శ్రవణ యంత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, అందులకు చేతి కర్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మానసిక దివ్యాంగులకు ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్టు ఇస్తారని, పైవన్నీ లబ్ధి పొందాలంటే 80శాతం వికలాంగత్వం ఉన్నవారికి సర్టిఫికెట్‌తో హాజరు కావాలని పేర్కొన్నారు. పైవన్నీ పొందాలంటే గత మూడు సంవత్సరాల్లో ఎటువంటి సహాయం పొందని వారు అర్హులని, జిల్లాలోని అన్ని రకాల వికలాంగులు వినియోగించుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



నవతెలంగాణ-బాల్కొండ

మదర్ థెరిస్సా జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పెర్కిట్ మహిళా ప్రాంగణంలోని మదర్ థెరిస్సా విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ అధ్యక్షుడు అందే వెంకటగిరి మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో సెక్రెటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కటిక శ్రీనివాస్, డిస్ట్రిక్ చైర్మన్ సిహెచ్ కిషన్, భూసరత్నాకర్, కళ్యాణ్ రాజేందర్, పాల్గొన్నారు.

నేడు మండలకేంద్రానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాక



నవతెలంగాణ-ధర్పల్లి

నేడు బుధవారము మండల కేంద్రానికి రూరల్ ఎమ్మెల్యే డా, భూపతి రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రములోని మోడల్ పాఠశాలలో మంజూరైనా నిధులతో పాటు మండలకేంద్రములోని ఆయా విధుల్లో మంజూరైనా 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి సిసి, డ్రైనేజీ పనులు ప్రారంభించేందుకు రానున్నట్లు, అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో పాల్గొంటారని, కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనాలని అంచించారు.

ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మచ్చ మోహన్



సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హమాలీలు,

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సెప్టెంబర్ 13న ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ (ఐఎఫ్టియు) నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మచ్చ మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రద్ధానంద్ గంజ్ వ్యవసాయ కూరగాయల మార్కెట్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శివకుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను, 3 నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల ప్రాంతీయ సదస్సుకు అన్ని రంగాల కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హమాలీ కార్మికులు మల్లేష్, వీరయ్య, శంకర్, గంగాధర్, వకీల్, రసూల్, ధర్మయ్య, అంజి, సోను భాయ్ పాల్గొన్నారు.

సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వరద బట్టు వేణురాజ్



సమస్యను వివరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వరద బట్టు వేణురాజ్ డిమాండ్ చేశారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అభ్యర్థులతో కలిసి సంస్థ ముందు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంస్థలో కులవృత్తులకు శిక్షణ ఇవ్వడానికి టూల్ కిట్లు కూడా లేవన్నారు. నిపుణులైన, నైపుణ్యం కలిగిన సిబ్బంది లేరని, వారికి ఎలాంటి అర్హత లేకుండానే శిక్షణ ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడానికి లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు 20 రోజుల్లోగా సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉండగా మూడు నెలలైనా ఇవ్వలేదన్నారు. డబ్బులకు ఆశపడి శిక్షణ పేరుతో వందల మంది విద్యార్థుల సమయాన్ని, శ్రమను వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సిబిఐ, ఈడి విచారణ చేయాలి

- పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్



మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సిబిఐ ఈడితో విచారణ జరిపించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో ప్రత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, ర్యాంకుల కోసం మార్కుల కోసం విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతంలో కుళ్లిన కూరగాయలతో వండుతున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అనుమతులు పొందారని ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఫైర్, గ్రౌండ్, అర్హతలు గల టీచర్స్ లేరని, స్టాఫ్ అందరికీ పిఫ్ చెల్లించటం లేదని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్‌లపై విచారణ చేపట్టాలని, 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు, శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర నాయకులు నిఖిల్, దేవిక, మనోజ్, ముక్త శ్రీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణ



నిజామాబాద్ సిటీ :పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్



ఆర్మూర్ :ప్రజ్ఞస్కూల్లో



మోపాల్: అంగన్‌వాడీకేంద్రంలో

- పాఠశాలలు, గ్రామాల్లో గోకులాష్టమి వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రజ్ఞ గంగమోహన్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ కాన్సెప్ట్ పాఠశాలలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను కరెస్పాడెంట్ ప్రజ్ఞ వంశీ రోమా సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక వేశాధారణలో అలరించారు. నృత్యప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల, లోటస్ స్మార్ట్ స్కూల్, పెర్కిట్ కాంతి పాఠశాలలో గోకులాష్టమి వేడుకలు సోమవారం సంబరంగా నిర్వహించినారు. కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ మమ్మద్ మిన్హాజ్, డైరెక్టర్లు విజయ్ కర్తాన్ నాగేశ్వరరావు, మోహిన్సు జబ్రి అధ్యాపక బృందం, లోటస్ పాఠశాల కరస్పాండెంట్ అంబిక జోహార్, ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు రుచిత, సునీత, రాణి కాంతి గంగారెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని కులాస్పూర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణ వేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలతో ఆయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది.అంగన్వాడి కేంద్రాలకు విచ్చేసే చిన్నారులను చిన్ని కృష్ణుని, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టిని కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్రాలకు విచ్చేసిన చిన్నారులకు అటుకులు, కొబ్బరి చెగోడీలు, లడ్డూలను పంపిణీ చేశారు. చిన్ని కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో ఉన్న తమ చిన్నారులను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ సిటీ: శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఆలయంలో మొదట గోపూజ చేసి ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాగారం, ఇంద్రాపూర్ నగర యాదవ సంఘం వారు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మమార్గం సమస్త మానవాళికి నిదర్శం అని అన్నారు. మహాభారతం, భగవత్ గీత శ్రీ కృష్ణుని జీవిత వృత్తాంతమేనని అన్నారు. చిన్నారుల దగ్గర నుండి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకుంటారన్నారు. ప్రపంచ దేశాల్లోనూ కూడా పెద్ద ఉత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక, శ్రీధర్, 9వ డివిజన్ కార్పొరేటర్ సాయి వర్ధన్, రాగి నారాయణ యాదవ్, నగర యాదవ్ సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కిరణ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ కృష్ణ మందిరంలో పల్లకి సేవ, భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పురవీధుల గుండా శ్రీ కృష్ణుని విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం ఉట్టి కొట్టడం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ముప్కాల్: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం 'ముప్కాల్ యాదవ పెద్ద సంఘం" ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చినట్టు సం ఘ పెద్దలు తెలిపారు. ఉదయం శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన సత్రం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. గ్రామంలో ఊరేగింపులో భాగంగా మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం మార్కెట్ యార్డు స్థలంలో ఉట్టి కొట్టే కార్యక్రమంను కొనసాగించారు. గెలుపొందిన వారికి రూ.11 వేల రూపాయల నగదును అందజేశారు. అదేవిధంగా వేంపల్లి, వెంచిర్యాల గ్రామాల్లో సైతం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు కట్ట గోపి, బోట్ల సాయన్న, కట్ట మహేష్, గొర్రె చిన్న రాములు, కట్ట భూమేష్, గోల్లన ప్రశాంత్, బొట్ల చిన్న రాజన్న, ధర్మపురి, గొర్రె చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు..

నిజామాబాద్‌డెస్క్: నిజామాబాద్ నగరంలోని 18వ డివిజన్లోని వివి నగర్ కాలనీలో గల శ్రీ శివ సాయి బాబా మందిరంలో ఆలయ, వివి నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణతో, బాలికలు గోపికల వేషంలో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా చిన్నికృష్ణులు ఉట్టిని కొట్టారు. ఈ సందర్భంగా వివి నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజేందర్రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీలోని పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



బాల్కొండ: పల్లకిలో ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



కమ్మర్‌పల్లి: అంగన్‌వాడీలో ఉట్టికొడుతున్న చిన్నారులు



నిజామాబాద్‌లో

డిచ్‌పల్లి: మండలంలోని తిర్మన్ పల్లి, గన్నారం, ఇందల్ వాయి, నల్లవెల్లి, రాంపూర్, నర్సింగ్ పూర్, గోల్ల పల్లిలో కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని మందిరంలో శ్రీకృష్ణుని కళ్యాణం, పూజలు నిర్వహించి ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. యాదవ కుల సంఘ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని గొట్టుముక్కల, మాక్లూర్ గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు గోపాల కాల్వ ఎక్కారు. మహిళలు నృత్యాలు ఆకర్షించాయి. గోపాల కల్వా పట్టుకొని గ్రామంలోని ప్రధాన విధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, ఊరడీ నరేష్, గుర్కా పెద్ద సాయిలు, మామూళ్ళ మహేందర్, గుర్కా భూమేష్, ఊరడి సాయిలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: నగరంలోని వివినగర్ కాలనీలో



డిచ్‌పల్లిలో..



ముప్కాల్‌లో..

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలి

- లేకుంటే ఆక్రమిస్తాం : సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్



మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వదలి పేదలకు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఇండ్లు లేని నిరుపేదలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల నిధులు వెచ్చించి నిర్మాణం పూర్తి అయి పంపిణీకి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఏ పథకాలను కూడా సంపూర్ణంగా పూర్తి చేయలేదని అందులో ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్‌లను నిర్మించి కూడా పేదలకు అందించలేదన్నారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ పంపిణీ చేయకపోతే పేదలు ఆక్రమిస్తారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్, మండల నాయకులు ఆర్.దామోదర్, ఈ.రమేష్, కె.ఆశిష్, విలాస్, సులోచన, సత్యగంగు, నూర్‌జహాన్, జమున, షహనాభేగం, తదితరులు పాల్గొన్నారు.

ముచ్కూర్‌లో బతుకమ్మ ఘాట్‌కు భూమిపూజ



బతుకమ్మ ఘాట్‌కు భూమిపూజ చేసిన సునీల్‌కుమార్

నవతెలంగాణ - భీంగల్‌రూరల్

గ్రామ ప్రజల చిరకాల వాంఛ తాళ్లచెరువులో బతుకమ్మల సంబరాలకు ఘాట్‌కోసం ముత్యాల సునీల్ కూమార్ సోమవారం భూమిపూజ చేశారు. బతుకమ్మలు నిమర్జనం చేయడానికి మహిళలకు ఇబ్బందికరంగా ఉందని మహిళలు అడగగానే ముత్యాల సునీల్ ప్రత్యేక శ్రద్ధతో 15 లక్షల బడ్జెట్‌తో పనులకు భూమి పూజ చేశారు. గణపతి, దుర్గాదేవి నిమజ్జనానికి అనేక ఇబ్బందులు పడ్డామని అన్నారు. బతుకమ్మ ఘాటు నిర్మాణంతో పాటు సమస్య తీరుతుందని, గ్రామ యువత, గ్రామ మహిళలు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

- కూతురు పెళ్లి కావడంలేదని పురుగులమందు తాగిన వైనం



మృతుడు రామ్ గోపాల్

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట్రావు వివరాల ప్రకారం.. లలిత నగర్ కాలనీకి చెందిన రామ్ గోపాల్ (57) మానసికస్థితి సరిగా లేకపోవడంతో హైదరాబాద్‌లో చికిత్స చేయించుకున్నారు. మృతుని కూతురికి మూడేళ్లనుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. కానీ పెళ్లి సంబంధం కుదరడం లేదు. ఈ విషయం మనసులో పెట్టుకొని తనలో తాను కుమిలిపోతు ఆందోళనకు గురయ్యాడు. దీంతో రాంగోపాల్ ఈ నెల 21న పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన కొడుకుకు తాను పురుగుల మందు తాగానని, చెల్లి పెళ్లి నువ్వే జరిపించాలని తెలిపారు. వెంటనే సాయిరాం తన తండ్రిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందినా పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో మృతి చెందాడని ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ


మందు పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో దోమల నివారణకు మందును సోమవారం పిచికారీ చేసినట్టు వైద్యాధికారి హిమబిందు తెలిపారు. మండలంలోని భవానీపేట్, మంబోజిపేట్ గ్రామాలలో వైద్య సిబ్బందితో ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వేను నిర్వహించారు. అనంతరం మురికి కాలువలపై నీరు నిల్వ ఉన్నచోట నీటి కులాయిల వద్ద దోమల మందును పిచికారీ చేశారు. మురికి కాలువలో చెత్తచెదారం పేరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు జ్వరాల బారిన పడకుండా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటితో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులున్నారు.

డా బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక


అవార్డును అందుకుంటున్న గంధం రాజేష్

నవతెలంగాణ-బోధన్

గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2024 సంవత్సరానికి గానూ ఎంపికైనట్టు తెలంగాణ రాష్ట్ర గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ సోమవారం తెలిపారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం "బహుజన సాహిత్య అకాడమీ" వారు ప్రతియేటా ప్రజాఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. వచ్చే నెల సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా డా"బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును గంధం రాజేష్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

బీర్కూర్ మార్కెట్ కమిటీ
చైర్మన్ పీఠం ఎవరిదో..?

- **పోటీ పడుతున్న ఆశావహులు**

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బీర్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక చైర్మన్ పదవి కోసం అధికార పార్టీ నేతలు పోటీ పడుతున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో బీర్కూర్ మార్కెట్ కమిటీ ఓసి మహిళ కావడంతో ఈ మార్కెట్ కమిటీ పరిధిలో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఆశావాహులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. ఓసి మహిళ స్థానం నుంచి కొంతమంది నాయకులు మార్కెట్ చైర్మన్ పదవి కోసం తహతహలాడుతున్నారు. దీంతో ఎవరికి వారే చైర్మన్ పదవికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాలకు చెందిన కొందరు నాయకులు పావులు కదుపుతున్నారు. బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ గతంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ పరిధిలో ఉండేది.



బీర్కూర్ మార్కెట్ కమిటీ ఏర్పడిన నుంచి ఒక్కసారి బీర్కూర్, మరోసారి నసురుల్లాబాద్ మండలానికి చైర్మన్ పదవి ఇవ్వాలనే ఒప్పందాలు ఉండడంతో పోయిన సారి ద్రోణవల్లి అశోక్ చైర్మన్ పదవి పొందారు. ఈ సంవత్సరం నసురుల్లాబాద్ మండలానికి చెందిన నాయకులకు ఇవ్వాలని నసురుల్లాబాద్ మండల నాయకులు కోరుతున్నారు.

పోటీలో ఆశావాహులు..

నసురుల్లాబాద్ మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దుర్గం శ్యామల, మాజీ ఎంపిపి పాల్త్య విఠల్, సీనియర్ నేతలు గిర్మయ్య, ఇక్బల్, వారి కుటుంబ సభ్యుల కోసం, బీర్కూర్ మండలం నుంచి మాజీ ఎంపీపీలు విజయ ప్రకాశ్, రఘు, చందు, ఆవారా గంగారాం వారి కుటుంబ సభ్యులకు పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మార్కెట్ కమిటీ ఓసి మహిళ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించడంతో చైర్మన్ గిరిపై ఆశలు పెట్టుకున్న రెండు మండలాలకు చెందిన నేతలు ఇప్పటికే బడా నాయకుల ఆశీస్సుల కోసం తంటాలు పడుతున్నారు. బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే, కలిసి తమకే చైర్మన్ పదవి వచ్చేలా ముమ్మర యత్నాలు చేస్తున్నారు. మార్కెట్ చైర్మన్ పదవి ఎంపిక ఆలస్యం అవుతుండటంతో రోజురోజుకూ నాయకుల్లో ఉత్కంఠ పెరిగిపోతుంది. అలాగే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రతిసారి బీర్కూర్ మండల నాయకులకే ఇస్తున్నారు. దీంతో వైస్ చైర్మన్ పదవి కోసం కూడా పైరవీలు ఎలాగైనా పదవిని దక్కించుకోవాలన్న తపనతో ఎమ్మెల్యే ఎదుట ఇప్పటికే తమ అభిప్రాయాలను పలువురు నాయకులు ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు సమాచారం. డైరెక్టర్ పోస్టుల పదవి కోసం ఆశావాహులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో దుర్కి మాజీ సర్పంచ్ దుర్గం శ్యామల పేరు నేతల నోట వినిపిస్తుంది. బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి వరించునో, ఎవరికి పదవి వరిస్తుందో వేచి ఉండాల్సిందే.

భక్తుల పాదయాత్ర


పాదయాత్రగా వస్తున్న భక్తులు

నవతెలంగాణ-బోధన్

శ్రావణ సోమవారం సందర్భంగా సాలూర మండలంలోని మంధర్నా, హున్సా, ఖాజాపూర్ గ్రామ శివ భక్తులు పాదయాత్రలో బోధన్ శివాలయానికి సోమవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా శివ భక్తులకు సాలూర వద్ద గ్రామస్తులు పండ్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తాము పాదయాత్రలో బోధన్ శివాలయానికి తరలివస్తామని వారు తెలిపారు.

ఆది బసవేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

బాన్సువాడ డివిజనల్‌లోని బోర్లం గ్రామంలోని ఆది బసవేశ్వర దేవస్థానంలో శ్రావణమాస మహోత్సవంలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్నూర్ ఉమ్మడి మండలంలోని నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొలంబాట



నవతెలంగాణ-సదాశివనగర్

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు పొలం బాట పట్టారు. సోమవారం మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన ముస్కు సంతోష్‌రెడ్డికి చెందిన పత్తి చేనులో విద్యార్థులు వ్యవసాయ పనులు చేశారు. పత్తిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి రసాయనిక ఎరువులు వాడే విధానాన్ని వారు సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఎలా రావాలో వ్యవసాయ విధానాలను వారు వివరించి పత్తి చేనులో రసాయనిక ఎరువులు వేసి చూపించారు. ఈ సందర్భంగా పిజెటీఎస్ఏయు విద్యార్థినిలు ఈషా, వసంత, ప్రగతి, మంజుల, హారిక తదితరులు పాల్గొన్నారు.

సొసైటీని విచ్ఛిన్నం చేసిన వ్యక్తికి సన్మానం చేయడం సిగ్గుచేటు

- **బీఆర్ఎస్ హయంలోనే కాచాపూర్ సొసైటీ ఏర్పాటు**

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ సొసైటీని విచ్ఛిన్నం చేసిన మాజీ మంత్రి షబ్బీర్ అలీకి సన్మానాలు చేయడం సిగ్గుచేటని బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మద్దిస్వామి ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2005వ సంవత్సరంలో నష్టాల్లో ఉన్న కాచాపూర్ సొసైటీని బస్వాపూర్ సొసైటీలో అప్పటి మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీ విలీనం చేశాడని అప్పటి నుంచి కాచాపూర్ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ 2023లో బస్వాపూర్ నుంచి కాచాపూర్‌ను వేరు చేస్తూ నూతన సొసైటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఎన్నికల కోడ్ కారణంగా నూతన సొసైటీని ప్రారంభించలేదని కాచాపూర్ సొసైటీని ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు దక్కుతుందని, అప్పట్లో కాచాపూర్ సొసైటీ ఏర్పాటు జీవో రావడంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులే మళ్లీ ఇప్పుడు గతంలో సొసైటీని విచ్ఛిన్నం చేసిన షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం ఆయనను సన్మానించడం సిగ్గుచేటన్నారు. సొసైటీ చైర్మన్‌గా ఉన్న లింగాల కిష్టాగౌడ్‌కు చిత్తశుద్ధి ఉంటే మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపాలని అలాకాకుండా తన స్వార్థం కోసం షబ్బీర్ అలీకి సన్మానం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామ న్నారు. ఉమ్మడి డిసిసిబి డైరెక్టర్‌గా కొనసాగుతున్న కిష్టాగౌడ్ బస్వాపూర్ సొసైటీలో చేసిన అక్రమాలను బయట పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్లు రాజిరెడ్డి, రామ్‌రెడ్డి, నర్సింలు, సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిద్ధిరామిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, బాలాగౌడ్, గౌరీగారి రాజిరెడ్డి, కార్నల మల్లేశం పెద్దఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సొసైటీ సభ్యులు

పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్**


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్

నవతెలంగాణ-కామారెడ్డి

పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాలోని విద్యార్థులు స్కాలర్‌షిప్ రాలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు డబ్బులు కట్టి సర్టిఫికెట్స్ తీసుకెళ్తున్నారన్నారు. హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మెస్‌ఛార్జీలు పెంచాలని అన్నారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పాఠశాల నుంచి యూనివర్సిటీల వరకు అనేక మౌళిక సదుపాయాలు లేవని తెలిపారు. మరుగుదొడ్లు, మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మధ్యాహ్నం భోజనం పథకంలో ఎక్కువ నిధులు కేటాయించాలని, పౌష్టికాహారం అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, జిల్లా కమిటీ సభ్యులు సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

సరోజనమ్మ సేవలు వెలకట్టలేనివి

నవతెలంగాణ-బోధన్

సమాజ సేవకురాలు సరోజనమ్మ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నేత ఇల్తెపు శంకర్ అన్నారు. సోమవారం సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ) వద్ద సరోజనమ్మకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠకుల సౌకర్యార్థం అడిగిన వెంటనే తన సొంత నిధులు రూ.48000 వెచ్చించి టాయిలెట్ నిర్మాణం చేసిన సరోజనమ్మ సహకారం మరువలేనిదని అన్నారు. అనంతరం భువనేశ్వర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ జీ.ఎస్టీ. ఇంటలిజెన్స్ అధికారి ఇల్తెపు శేషు మాట్లాడుతూ.. సమాజ సేవలో మాలాంటి యువకులకు సరోజనమ్మ ఆదర్శమని కొనియాడారు. సరోజనమ్మ తాను చేస్తున్న సమాజ సేవలో ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. లైబ్రరీ అనేది విజ్ఞాన భాండాగారామని, లైబ్రరీ ద్వారానే తాను ఎన్నో ఉన్నతమైన విషయాలు నేర్చుకున్నామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సరోజనమ్మను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి లింబూరి లక్ష్మణ్(తేజ), ప్రతినిధులు అల్లె రమేష్, బొర్ర గంగయ్య, రాజాగౌడ్, సాలెన్ సంజీవ్, శివకాంత్ పటేల్, ఇల్తెపు రమేష్, కేజీ గంగారం, కర్ణం అశోక్ బాబా, నజీర్, ఖదీర్, అద్దంకి హుస్సేన్, మాజీ కౌన్సిలర్ దాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.


సరోజనమ్మను సన్మానిస్తున్న పలువురు

ఘనంగా కృష్ణాష్టమి


గాంధారి: జెండాను ఎగురవేస్తున్న పలువురు


రామారెడ్డిలో...

- **ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ**

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : కృష్ణాష్టమిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మోతే, భవానీపేట్, నల్లమడుగు, శెట్పల్లి, సంగారెడ్డి, పొల్కంపేట్, శెట్పల్లి, ముంబోజీపేట్, పోతాయిపల్లి, లింగంపల్లి, బానాపూర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాలరామ శ్రీకృష్ణ ఆటపాటలతో ఉట్టిని కొట్టే కార్యక్రమం పలువురికి ఆసక్తి కలిగించింది. లింగంపేట్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. చిన్నారులకు బహుమతులను పంపిణీ చేశారు. కృష్ణుడిగా బొల్లారం శ్రావణ్ కుమార్, బలరామునిగా సంపత్ వేషధారణ ఆకట్టుకుంది. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజన కీర్తనలతో ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.

గాంధారి : మండలంలోని వివిధ గ్రామాల్లో, వివిధ తండాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్మల్ తండాలో జన్న నాయక్ కమిటీ వర్గంలో లవణ సమాజ్ జెండా ఎగురవేశారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కోటగిరి : మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటగిరి మండల కేంద్రంలో భక్తులు శ్రీకృష్ణుని ప్రతిమతో గ్రామంలో వీధులలో భజన సంకీర్తన చేస్తూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.

జంగంపల్లి కృష్ణ మందిరంలో..

భిక్కనూర్ : మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న మురళీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, ధ్వజరోహణం గౌరీపూజ నిర్వహించిన అనంతరం గ్రామంలోని రాజేశ్వర స్వామి ఆలయం నుంచి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 56 రకాల స్వీట్‌లను స్వామివారికి నివేదిక సమర్పించారు. భక్తుల కోసం పెద్దఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి డోలారోహణ, ఉట్టి కొట్టుట కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హన్మగౌడ్, జనార్ధన్‌రెడ్డి, బుచ్చయ్య, శివకుమార్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని పోసానిపేట సరస్వతి శిశు మందిర్‌లో శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. పిల్లలు గోపిక, కృష్ణుని వేషాధారణలో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


లింగంపేట్: కృష్ణ, గోపిక వేషధారణలో చిన్నారులు


కోటగిరిలో...


భిక్కనూర్‌లో...

కూలిన పాఠశాల ప్రహరీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ సోమవారం నేల కూలింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు బాగా తడిసిన ప్రహరీ గోడ ఉన్న ఫలంగా పడిపోయింది. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పాఠశాల నడిచి ఉంటే విద్యార్థులకు ప్రమాదం జరిగి ఉండేదని ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.



కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడ

అమ్మవారి ఆలయ ముఖద్వారం పూజ

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న (శుక్రవారం దేవుడు) అమ్మవారి ఆలయం 'ముఖద్వారం' కార్యక్రమాలు సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభి వృద్ధి కమిటీ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పలువురు

నవజాత శిశువులకు సంజీవని.. ఈ బండి

- నియోనాటల్ కేర్ అంబులెన్స్‌లో ఉచిత సర్వీసు

నవతెలంగాణ-ఆర్మూర్

తల్లి గర్భం నుంచి బయటకు వచ్చిన శిశువుల్లో కొందరికి అనేక ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉంటాయి. ఉన్నట్టుండి మెరుగైన చికిత్స అవసరమని ఆధునాతన వసతులున్న అంబులెన్స్‌లో హైదరాబాద్ కు ఎక్కడో దూరంలో ఉన్న పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్లమంటారు. అప్పటికప్పుడు చేతిలో డబ్బులు ఉండక వాహనాన్ని సమకూర్చుకోలేక, తల్లిదండ్రులు సతమతమవుతుంటారు. సరైన సమయంలో ఉన్నత స్థాయి వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రభుత్వం నియోనాటల్ కేర్ అంబులెన్స్‌లను ప్రవేశపెట్టింది. ఒక రక్షణ కవచంలా మారి ఎంతోమంది శిశువులకు తక్షణ వైద్యం అందించేందుకు దారి చూపుతోంది..

ఈ వసతులున్న అంబులెన్స్ లో వెళ్లాలంటే..

వెంటిలేటర్ ఆన్ వీల్స్ అని పేరు పెట్టుకుని మనకు కనిపించే ప్రైవేటు అంబులెన్స్‌లో వెళ్లాలంటే సామాన్యులకు అది అనారోగ్యం కన్నా ఎక్కువ కష్టంగా ఉంటుంది... ఉమ్మడి జిల్లాల నుండి 200, 150, పైగా కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు అలాంటి వాహనంలో రోగిని తీసుకెళ్లాలంటే 15 వేలకు మించి ఖర్చవుతుంది. ఇంకా అవసరాన్ని బట్టి మరింత పెంచుతుంటారు. ప్రభుత్వం నవజాత శిశువుల కోసం ఏర్పాటు చేసిన నియోనాటల్ కేర్ అంబులెన్స్‌లో పైసా ఖర్చు లేకుండా ఎన్నో అత్యవసర వైద్య సేవలు అందిస్తూ సురక్షితంగా పెద్ద ఆస్పత్రులకు తీసుకెళుతుంది.

ఐసియుకు మించి....

శిశు మరణాలను తగ్గించేందుకు ప్రవేశపెట్టిన ఈ అంబులెన్స్‌లలో అనేక రకాల సేవలు అందిస్తారు. వీటిలో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో శిక్షణ ఇచ్చారు. 24 గంటలు అందుబాటులో ఉండి అవసరమైన వెంటనే వెళ్లి నవజాత శిశువులకు మెరుగైన చికిత్స అందించేందుకు తరలిస్తారు. వెంటిలేటర్ మానిటర్, సిరంజి ఇన్ఫ్యూజన్ పంప్, వాల్యూం ఇన్ఫ్యూజన్ పంప్, ఆక్సిజన్ సిలిండర్లు, ఫోర్ టు బుల్ సిలిండర్, ఎల్ఎంఎ సక్సెస్ ఆపరేటర్ బీపీ మానిటర్ పల్స్ ఆక్స్ మీటర్ వంటి పలు రకాల పరికరాలు ఈ అంబులెన్స్ లో అందుబాటులో ఉంటాయి.



జిల్లాలో...

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అంబులెన్స్ ఉంటుంది. ఈ సంవత్సరం గత జనవరి 41, ఫిబ్రవరి 25, మార్చ్ 32, ఏప్రిల్ 49, మే 49, జూన్ 59, జూలై 58, ఈ ఆగస్టు నెలలో ఇప్పటివరకు 47 కేసులకు ఈ అంబులెన్స్ ద్వారా వైద్యం అందించారు.

నవజాత శిశువులకు సంజీవని

రవికుమార్, ప్రోగ్రాం మేనేజర్, నిజామాబాద్

నియోనాటల్ కేర్ అంబులెన్సు నవజాత శిశువులకు సంజీవనిలా ఉపయోగపడతాయి. గత సంవత్సర కాలంగా ఎంతోమంది శిశువులను చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రులకు అవసరాన్ని బట్టి తరలించడం దారిలో ఎలాంటి ఇబ్బందులేకుండా ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది కంటికి రెప్పలా చూసుకుంటారు .ఈ సేవల కోసం 108 కు కాల్ చేస్తే సరిపోతుంది.

29 నుండి క్షత్రియ హైస్కూల్లో మండల స్థాయి క్రీడలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 29,30,31 తేదీలలో మండల స్థాయి రూరల్ అంతర్ పాఠశాలల క్రీడలు మండలంలోని చేపూరు గ్రామ శివారు క్షత్రియ హైస్కూల్లో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రాజగంగారం సోమవారం తెలిపారు. కన్వీనర్‌గా జడ్పిహెచ్ఎస్ చే పూర్ హెచ్ఎం చేతన కుమారి, కో కన్వీనర్‌గా లక్ష్మి నరసింహ స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పిడి గంగాధర్, కో ఆర్గనైజింగ్ కార్య దర్శిగా శ్రీ బ్రిజేశ్ వ్యవహరిస్తారని తెలిపారు.

9 మొబైల్ ఫోన్లు అందజేత



బాధితులకు ఫోన్లు అప్పగిస్తున్న సీఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లో పోగొట్టుకున్న బాధితులకు సోమవారం ఐదవ పోలీస్ స్టేషన్ పోలీసులు బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐదవ టౌన్ పోలీసులు ఫోన్లను రికవరీ చేసి 9 మంది మొబైల్ బాధితులకు సిఐ సతీష్, ఎస్ఐ వెంకట్రావు ఐదవ టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో 9 మందికి అందజేశారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన తమ పోలీసు సిబ్బంది ప్రదీప్‌ను సిఐ, ఎస్ఐలు అభినందించారు.

పట్టణంలో నవచేతన సంచార పుస్తకాలయం



పట్టనానికి వచ్చిన సంచార పుస్తకాలయం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం నవ చేతన సంచార పుస్తకాలయం వ్యాన్ సందడి చేసింది. పలువురు పుస్తక ప్రియులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వ్యాన్ ఇన్చార్జి లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఈ సంచార పుస్తకాలయంలో చిన్న పిల్లలకు సంబంధించినవి, పర్సనల్ డెవలప్మెంట్, ఆధ్యాత్మికత, డిక్షనరీ, గ్లామర్ స్పోకెన్ ఇంగ్లీష్, తదితర అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, 10 శాతం డిస్కౌంట్‌తో ఇస్తున్నట్టు తెలిపారు. వచ్చే బుధవారం వరకు ఉంటుందని తెలిపారు. సంచార పుస్తకాలయ్య సిబ్బంది ప్రభాకర్ ,స్వామి పాల్గొన్నారు.

మాజీ కో ఆప్షన్ సభ్యునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మాజీ కో ఆప్షన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి ఉమ్మడి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఇందల్ వాయి, బిఆర్ఎస్ మైనారిటీ మండల జనరల్ ప్రధాన కార్యదర్శి షేక్ కుర్షిద్ భార్య రెండు వారాల క్రితం హఠాత్మరణం పొందడంతో సోమవారం నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అయిన నివాస గృహానికి వెళ్ళి పరామర్శించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకుని కొండంత ధైర్యం అందజేశారు. అనంతరం లోలంగ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు భూసని మధుతో ఆయాకుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి మారంపల్లి సుధాకర్,పాశం పేద్ద నర్సింలు, అరటి రఘు తోపాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఎస్సి సెల్ రూరల్ అధ్యక్షులు పాశంకుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షులు గిరీష్‌శెట్టి, గంగదాసు, రాజేందర్, ధీకొండ సుధీర్, కాశీరాం, దాసు పాల్గొన్నారు.

యూనివర్సిటీలకు వీసీలను ఎప్పుడు నియమిస్తారు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్స్‌లను ఎప్పుడు నియమిస్తారని టీయూ పిడిఎస్‌యూ నాయకులు రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ లోని ఓల్డ్ బాయ్స్ హాస్టల్లో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెగ్యులర్ వీసీ నియామకాలు చేపట్టకపోవడం వల్ల యూనివర్సిటీలో అభివృద్ధి పనులు జరగడంలేదని, నిత్యం సమస్యలతో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడు తున్నాయని అన్నారు. ఇంచార్జి వీసీలు యూనివర్సిటీలను సందర్శించడం లేదని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాలని, నూతనంగా గర్ల్స్ హాస్టళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూ పిడిఎస్‌యూ నాయకులు వంశీ, యాదగిరి, మణికంఠ, సాయి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17లోపు హామీలను అమలు చేయాలి

- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజన్ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం కుమార్ నారాయణ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభాకర్, లింగారెడ్డి, దేగాం యాదగౌడ్, నూతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మూడు నియోజకవర్గాల రైతులు వేలాదిమంది పోలీసుల వలయాన్ని చేదించుకొనివచ్చి రహదారిపై ధర్నా చేయడం రైతు ఉద్యమంలో చారిత్మాక ఘటన అని అన్నారు. హాజరైన రైతులందరికీ అభినందనలు తెలియజేశారు. రైతు ఉద్యమం ఏకగ్రీవంగా సెప్టెంబర్ 15న ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణం మాఫీ చేయాలని, 15వేల రూపాయల రైతు భరోసా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. రైతు కుటుంబాన్ని రైతులే ధ్రువీకరించుకొని నిర్ధారించే విధంగా ఈ యాప్‌ని తయారు చేశామని, దాన్ని సద్వినియోగం చేసుకోమని, తప్పు డిక్లరేషన్ ఇస్తే రికవరీ చేస్తామని హెచ్చరించడం సరికాదని అన్నారు. వెంటనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే రైతు భరోసా డబ్బులు బ్యాంకు ఖాతాలో వేయాలని అన్నారు. లేనియెడల నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కేవలం సన్నధాన్యానికే 500 బోనస్ ఇవ్వడం మీ హామీకి నిరుద్ధమని అన్ని పంటలకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. రైతు ఉద్యమానికి కుడి భుజంగా ఉన్న గ్రామ కమిటీలు, రైతు సంఘాలు, పాత్రికేయ మిత్రులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం 15 వరకు అమలు చేయకపోతే 16న ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో నాయకులు దేవారం, సఖి సుధాకర్, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి, లోకా రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

ప్రగతిశీల మహిళా సంఘం

రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు ఏడవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను సోమవారం డిచ్ పల్లి మండల కేంద్రం లోని ఘనపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఏడవ మహాసభలను ఈనెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో హైదరాబాదులో నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆగస్టు 31న ఎస్వీటి నుండి ఇందిరాపార్క్ వరకు భారీ ర్యాలీ అనంతరం ఇందిరా పార్కులో బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభ రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ అధ్యక్షతన జరుగుతాయని వివరించారు . ముఖ్య వక్తగా ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ఎం. లక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగా, తెలంగాణ పి ఓ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిట్ల సరిత, పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వీరితోపాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా పాల్గొంటారని దేశెట్టి రాధా తెలిపారు. సెప్టెంబర్, 1, 2 , తేదీల్లో కాట్రగడ్డ శ్రీనివాస్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల మహాసభలు ఉంటాయి. ఈ మహాసభలో గత మహాసభ నుండి నేటి వరకు ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తులో బలమైన ఉద్యమ కార్యచరణను రూపొందించు కుంటామని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లావ్యాప్తంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బి రజిత, వాసరి శైలజ, సుమలత, దేవిక, నర్సుబాయి, భూదేవి, సుజాత, స్వాతి, ఇషిక తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

నోముల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రామచంద్రారెడ్డి 80వ జన్మదినం సందర్భంగా పిప్రిలోని లింగమయ్య దేవాలయ అభివృద్ధికి ట్రస్ట్ తరపున 25 వేల రూపాయలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులైన కొమ్ముల భోజేందర్ , లింబాద్రి, అర్జున్, అల్లకొండ నర్సయ్యలకు ట్రస్ట్ కార్యదర్శి ఆర్.వాసుగౌడ్ అందజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామానికి నోముల రామచంద్ర రెడ్డి గ్రంథాలయం, వాటర్ ప్లాంట్ ప్రైమరీ స్కూల్లో విద్యా వాలంటరీను నియమించారని తెలిపారు. వారు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండును పరిశుభ్రంగా ఉంచాలి

- ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



బస్టాండ్‌లోని దుకాణాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని టిఎస్ఆర్టిసి బస్ స్టాండ్‌ను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాంగణంలో గల హోటల్స్, ఇతర దుకాణ సముదాయాలను పరిశీలించి ఎక్కువ ధరలకు అమ్మితే అయితే చర్యలు తప్పవని అన్నారు. హోటల్స్ లో నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. సెల్ ఫోన్‌లో ఆర్ఎంతో మాట్లాడుతూ ఆర్టీసి హద్దులు గుర్తించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, మరుగుదొడ్లు, బాత్రూమ్స్ శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. మున్సిపల్ కమిషన్ ర్ తో మాట్లాడుతూ చెత్త చెదారం ఎప్పటికప్పుడు తీయాలని కోరారు. చైన్ స్నాచింగ్ వంటివి జరుగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసి డీఎం, సూపరింటెండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడి, గోపిక వేషాధారణల్లో చిన్నారులు

ముప్కాల్: దాండియా ఆడుతున్న మహిళలు

ఆలయాల్లో శ్రావణ సోమవారం సందడి


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి, కాలభైరవ స్వామి, గొల్లపల్లి శివాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మద్దికుంట ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కియా కార్ షోరూంను ప్రారంభించిన షబ్బీర్ అలీ



నవతెలంగాణ-కామారెడ్డి
ప్రముఖ కార్ల కంపెనీ కియా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కియా కార్ల షోరూం జిల్లా వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రారంభించారు. షోరూం యాజమాన్యంతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి పూజలు నిర్వహించి కామారెడ్డి ప్రజలకు కియా కార్ల షోరూం అందుబాటులోకి తేవడం చాలా సంతోషకమైన విషయమన్నారు. ఇంతకుముందు కార్లు కొనడానికి హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుండేదని, ఈ సోమవారం నుంచి మన పట్టణంలోని ఏ మోడల్ కారైనా కొనే సౌకర్యం ఈ సంస్థ మనకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.

జీజీహెచ్ డైట్ సప్లయ్ టెండర్లు రద్దు చేయాలి


మాట్లాడుతున్న నాయుడు రాజు

- గతంలో నిర్వహించిన వారికే టెండర్ దక్కేలా అధికారుల అక్రమాలు : కాంట్రాక్ట్ కోఆప్ సొసైటీ లిమిటెండ్ అధ్యక్షులు నాయుడు రాజు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డైట్ సప్లై టెండర్లను పూర్తిగా రద్దు చేయాలని, ప్రజా పాలన రాష్ట్రంలో వచ్చింది కానీ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా రాలేదని డైట్ టెండర్ లో పాల్గొన్న టెండర్ దారులు అంబేద్కర్ ఎస్.సి. లెబోర్ కాంట్రాక్ కో-ఆప్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు నాయుడు రాజు అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెండర్ నోటిఫికేషన్‌కు ముందు నుండే కొందరు అధికారులు టెండర్ దారులతో కుమ్మక్కై, గతంలో డైట్ సప్లై చేసిన వారికి టెండర్ దక్కేలా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించార. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) టెండర్ దరఖాస్తు ఫారాలు పూర్తిగా ఎవరికి అర్థం కాని పద్ధతిలో పదజాలాన్ని సమకూర్చారని అదే టెండర్ దరఖాస్తు ఫారం వరంగల్ కు చెందినవి పూర్తి పదజాలం అర్థమయ్యే రీతిలో ఉందని తెలిపారు.

అంతేకాకుండా శుక్రవారం జరిగిన స్క్రుట్నీలో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సంబంధించిన అధికారులు కాకుండా ఇతర ప్రాంతాలలో పనిచేసే అధికారులను పిలిపించి టెండర్ లో పాల్గొన్న వారికి, మీరు సక్రమంగానే దరఖాస్తు చేసుకున్నారా జీఎస్టీ చెల్లింపు చేస్తున్నారా, ఐటీ చెల్లిస్తున్నారా, మీకు అనుభవం ఉందా... అని అన్ని సక్రమంగా ఉన్నాయా అని పదేపదే ప్రశ్నించినప్పటికీ, గతంలో టెండర్ పొందిన వారికి మాత్రం, ఏమాత్రం ప్రశ్నించకుండానే అన్ని సక్రమంగానే ఉన్నాయని ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. గతంలో డైట్ సప్లై చేసిన వారిపై ఆరోపణలు ఉన్నట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయని, అదేవిధంగా ఆసుపత్రికి వచ్చిన వారు పురుగుల ఆహారం తినలేమని సరైన నాణ్యంతలేని ఆహారాన్ని రోగులకు అందజేయడం వంటివి ఎన్నో చేశారని ఆరోపణలు ఉన్నప్పటికీ ఆదికారులు పట్టించుకోకుండా, వారికే టెండర్ దక్కేలా కొందరు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు ఆరోపించారు. ఇప్పటికైనా దీనిపైన జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఈ టెండర్లను పూర్తిగా రద్దుచేసి మళ్లీ కొత్త టెండర్లకు ఆహ్వానం పలకాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం సచివాలయంలోనూ, కలెక్టరేట్ కార్యాలయంలోనూ క్యాంటీన్లను మహిళా సంఘాలకే టెండర్లు ఇవ్వాలని ఆలోచన చేసిందని, అదే విధంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కూడా వారికి అప్పచెప్పాలని అన్నారు.

గతంలో మాజీ మంత్రిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో వైద్య కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రిని ఇంత పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయించారని, అంతే కాకుండా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని, ఆసుపత్రికి వచ్చిన వారికి అందించాలని అందులో ఎటువంటి అవకత అవకలు జరిగిన క్షమించబోరని, వారి పైన కఠిన మైన చర్యలు తీసుకుంటారనే నమ్మకం తమకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయుడు రాజు, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కిష్టయ్య, బీసీ నాయకులు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ ఎస్టి సెల్ నగర అదక్షులు సుభాష్ జాదవ్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించారు.. రోడ్డు ఎప్పుడో..?


గుంతలమయంగా మారిన మట్టి రోడ్డు

నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని రెండు గ్రామాల మధ్య వాగు ఉన్నది. దానిపై బ్రిడ్జి సైతం నిర్మించారు. కానీ రోడ్డును మాత్రం విస్మరించారు. కల్వరాల్ పద్మాజీవాడి గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి రోడ్డు కోసం స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నారు. అయితే టీడీపీ హయాంలో ఎమ్మెల్యే నేరళ్ళ ఆంజనేయులు ఉన్నప్పుడు పనికి ఆహార పథకం కింద మట్టి రోడ్డు వేశారు. వాగుపై బ్రిడ్జి వేశారు. ఆ బ్రిడ్జిని సరియైన పద్ధతిలో నిర్మించకపోవడంతో తదనంతరం కొత్త బ్రిడ్జిని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేయించారు. బ్రిడ్జి కూడా పూర్తి చేశారు. అయితే బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా రోడ్డుకు మాత్రం మోక్షం లభించలేదు. రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడు చేపడతారని ప్రజలు చర్చిస్తున్నారు. ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతలమయమయినది. కల్వరాల్ గ్రామ ప్రజలు ప్రతి పనికి పద్మాజీవాడి చౌరస్తాకు రావలసి ఉంటుంది. తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ప్రాథమిక సహకార సంఘం, ప్రతి వారం బుధవారం అంగడి కి హైదరాబాద్ కు బాన్సువాడ కు నిజామాబాద్, ఆర్మూర్, నిర్మల్ కు ఎక్స్ ప్రెస్ బస్సులలో వెల్లలంటే పద్మాజీవాడి చౌరస్తా కు రావలసిందే. రోడ్డు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురైవుతున్నారు. ఇప్పటికే న నూతనంగా గెలిపొందిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు స్పందించి రెండు గ్రామాల మధ్య తారు రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్లారెడ్డి మండల పరిధిలోని భిక్కనూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుడ్డేపల్లి రవి (35) అనే వ్యక్తి సంగారెడ్డి జిల్లా కల్హేరు మండలం మీర్కంపేట్ గ్రామం నుండి గత కొన్ని సంవత్సరాల క్రితం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం భిక్కనూరు గ్రామానికి చెందిన బుడ్డేపల్లి లక్ష్మి అనే యువతితో పెళ్లి చేసుకొని ఇల్లరికం వచ్చాడు. ప్రస్తుతం భిక్కనూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆ దంపతులకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఆదివారం భిక్కనూరు గ్రామ శివారులో స్మశాన వాటిక వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో చిన్నారులకు కృష్ణుడు, గోపికల వేషాధారణలు వేసి తల్లిదండ్రులు మురిసిపోయారు. బోర్గం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి నిర్వహించగా.. వీరన్నగుట్ట రామాలయంలో చిన్నారులకు ఉట్టి కొట్టడానికి ఏర్పాటు చేశారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు తమ పిల్లలకు శ్రీకృష్ణ, గోపికల వేషాలు వేసి మురిసిపోయారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కులు అందజేస్తున్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి
పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్‌అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మందికి సీఎం సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తప్పకుండా రుణమాఫీ చేస్తామని వివరించారు.

పోగొట్టుకున్న ఫోన్‌లు తిరిగి అప్పగింత



పోగొట్టుకున్న ఫోన్లను అప్పగిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-కామారెడ్డి
దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గతంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి వాటిని పోగొట్టుకున్న వారికి అందజేసినట్టు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మండలం కొండపూర్ గ్రామానికి చెందిన జయరాంరెడ్డి, కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన రాగుల రాజు, బిబిపేట మండల కేంద్రానికి చెందిన గుర్రాల సత్తయ్య గతంలో తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేయడంతో పోలీసులు సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా కనుక్కొని వాటిని సంబంధిత యజమానులకు అప్పగించినట్టు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి


మృతదేహాన్ని వెలికితీస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్
చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన ఘటన రెంజల్ మండలం నీలా పేపర్ మిల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సాయన్న వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయి రాజు (41) ఈనెల 24న ఉదయం 10:00 లకు చేపలు పట్టడానికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిన ఆయన రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. నీలా పెద్ద వాగు వద్ద అతని బట్టలు ఉండడం చూసి అనుమానం రావడంతో అతనిని వెతుకగా గోదావరి వద్ద అతని శవం లభ్యమైంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

నవతెలంగాణ-పొతంగల్
మండలంలోని కోడిచర్ల నుంచి కల్లూరు గ్రామం మధ్యలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి 11.45 గంటలకు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేని ఇసుకను ఎవరైనా రవాణా చేస్తే వారిపై చర్యలు చేపడతామని తహసీల్దార్ జె.మల్లయ్య తెలిపారు.

రైతు బాంధవుడు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్


చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్
రైతు బాంధవుడు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని మండలంలోని బస్వాపూర్ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలోని సింగిల్‌విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటానికి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మద్ది స్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. రైతు కుటుంబంలో పుట్టిన గంప గోవర్ధన్ మండలంలోని కాచాపూర్ గ్రామ రైతుల బాధను చూసి గత సంవత్సరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రైతుల సౌకర్యార్థం బస్వాపూర్ గ్రామం నుంచి కాచాపూర్ గ్రామానికి నూతన సొసైటీ ఏర్పాటు చేస్తూ జీవోను తీసుకువచ్చారని, కాచాపూర్ సొసైటీ పరిధిలోని రైతులందరూ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు రుణపడి ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్లు రాజిరెడ్డి, రామ్‌రెడ్డి, నర్సింలు, సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రాజిరెడ్డి, మల్లేశం, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లెక్చరర్ బదిలీని ఆపాలి



మాట్లాడుతున్న విద్యార్థి సేన నాయకులు

- తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్ కార్ వినయ్‌కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లెక్చరర్ బదిలీని ఆపాలని తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్ కార్ వినయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫారెస్టరీ విభాగంలో లెక్చరర్‌గా బోధిస్తున్న సుచారన్ బదిలీని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు ఫారెస్టరీని అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య 160 పైగా ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఫారెస్టరీ విద్యార్థులకు బోధిస్తున్న సుచారణ్ బదిలీ కావడంతో ఇక్కడ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఫారెస్టరీ సబ్జెక్టు బోధించడానికి ఇక్కడ అధ్యాపకుడు లేకపోవడం ఇక్కడున్న విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. కావున ఉన్నంత అధికారులు స్పందించి తక్షణమే ఈ బదిలీని ఆపాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే గత సంవత్సరం ప్రవేశపెట్టిన బీబీఏ రిటైల్ ఆపరేషన్ కోర్సుకి ఫ్యాకల్టీ కొరత ఉందన్నారు. అధికారులు విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే బిబిఏ రిటైల్ ఆపరేషన్ కోర్స్‌కి అధ్యాపకులని నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిరాం, శివ, సాయికిరణ్, అబిలాష్, శ్రావణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం పార్టీలకతీతంగా అధికారులకు సహకరిద్దాం

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి
అర్హులై, సాంకేతిక కారణాల వల్ల రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం నేటి నుంచి గ్రామాలలోకి వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించనున్నందున, రైతు రుణమాఫీ అర్హులైన, ప్రతి రైతు లబ్ధి పొందే విధంగా, పార్టీలకతీతంగా అధికారులకు సహకరించి, ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా కృషి చేద్దామని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులకు దగ్గర ఉండి సహకరించాలని సూచించారు. ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని సూచించారు.

పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డిలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలపై విద్యార్థులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ గురించి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన, డ్రగ్స్, మత్తు పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. షీటీం నెం 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్‌చేసి వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో టోల్ ఫ్రీ నెంబర్ 100, 108, 1930, 181 తదితర నెంబర్లకు ఫోన్‌చేసి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, షీటీం సిబ్బంది, ఏహెచ్‌టియు సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

శేఖర్ శర్మ ఐపిఒ నిబంధనల ఉల్లంఘన...!

- పేటియం షేర్లలో కుదుపు



ముంబయి : పేటియం ప్రమోటర్, సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు ఉల్లంఘించారని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. శేఖర్ శర్మతో పాటు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు అందినట్లు మనీకంట్రోల్ ఓ కథనం వెల్లడించింది. దీంతో సోమవారం పేటియం షేర్లు ఓ కుదుపునకు గురైయ్యాయి. ఓ దశలో ఆ సంస్థ షేర్లు 8.8 శాతం పతనమై రూ.505.25కు దిగజారగా.. అనంతరం కొంత కోలుకుని తుదకు 4.48 శాతం నష్టంతో రూ.530 వద్ద ముగిసింది.

మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ 2021 నవంబర్‌లో ఐపిఒకు వచ్చినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదు. సెబీకి ఐపిఒ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ ఆ సంస్థ ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్‌గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటియం వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసులు జారీ చేసింది. ఐపిఒలో విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపిఒ తర్వాత ఉద్యోగి స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్ఛేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది. 2021లో ఐపిఒకు వెళ్లడానికి ముందే పేటియం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ విఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్‌కు బదిలీ చేశారు. అనంతరం ఆయన వాటా 9.6 శాతానికి తగ్గింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటియం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్‌గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తోంది.

2021లో పేటియం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఆ తర్వాత ఎప్పుడు కూడా ఆ స్థాయికి చేరలేదు. మదుపర్లకు భారీ నష్టాలను మిగిలిచ్చింది. పేటియం తన విలువను పెంచి చూపిందనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు నిబంధనలు ఉల్లంఘించి సరైన డాక్యుమెంట్లు లేకపోయిన వేలాది ఖాతాలు జారీ చేయడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఇటీవల చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ సంస్థ షేరు ధర రూ.310 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇటీవలే కోలుకుంటున్న పేటియంపై మళ్లీ సెబీ పిడుగు పడింది. సెబీ నోటీసులపై పేటియం స్పందిస్తూ.. ఇదేం కొత్త విషయం కాదని పేర్కొంది. మార్చి 31, జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లోనూ స్టాక్ ఆప్షన్ వివరాలు వెల్లడించామని పేర్కొంది. సెబీకి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన ఏ,డీ,ఈ విటమిన్లు ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది.

ఇక రుణాలు తీసుకోవడం సులభం



న్యూఢిల్లీ : రుణాలు తీసుకోవడాన్ని మరింత సులభతరం చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఇందుకోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను తీసుకురానున్నట్లు పేర్కొంది. గతేడాదే ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరుతో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సోమవారం బెంగళూరులో శక్తికాంత ఓ సమావేశంలో మాట్లాడుతూ.. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో అదే తరహాలో రుణ వితరణలో యుఎల్ఐ కూడా దూసుకుపోనుందన్నారు. భూ రికార్డులు సహా ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పని చేస్తుందన్నారు. దీంతో రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఖాతాదారుడి సమగ్ర ఆర్థిక వివరాలను ఆర్‌బిఐ సేకరించనుందని తెలుస్తోంది.

అందుబాటు ధరలో సామ్సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

నవతెలంగాణ-హైదరాబాద్: సామ్సంగ్ గెలాక్సీ ఏ55 5 జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్ ఫోన్లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్లతో ఇవి అందుబాటులో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. పరిమిత వ్యవధి ఆఫర్ కింద గెలాక్సీ ఏ55 రూ.33999తో ప్రారంభం వివరాలు కానుండగా, ఏ35 రూ.25999 ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్ గ్రేడ్లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లు కలిగి ఉన్నట్లు సంస్థ తెలిపింది. అదేవిధంగా వివిధ బ్యాంకుల క్రెడిట్కార్డులపై వరుసగా గెలాక్సీ ఏ55పై రూ.6000, ఏ35పై 5000 క్యాష్బ్యాక్ అవకాశంతో పాటు, ఆరునెలల వరకు ఈఎంఐ సదుపాయాన్ని అందుబాటులో ఉంచింది. అదే విధంగా గరిష్టంగా ఏ55పై రూ.6000, ఏ35 రూ.5000 వరకు అప్ గ్రేడ్ బోనస్ కూడా పొందే అవకాశం ఉంది. అయితే క్యాష్బ్యాక్ లేదా అప్ గ్రేడ్ బోనస్లలో ఒక్కదానిని మాత్రమే పొందవచ్చు.

ఫోన్‌పేలో UPIపై క్రెడిట్ లైన్ సౌకర్యం

నవతెలంగాణ-హైదరాబాద్: ఫోన్‌పే కస్టమర్ల సౌలభ్యం కోసం మరో అడుగు ముందుకేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లో UPI పేమెంట్లకు క్రెడిట్ లైన్‌ను ఎనేబుల్ చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ రోజు ప్రకటించింది. తమ బ్యాంక్‌ల నుండి క్రెడిట్ లైన్లు పొందే యూజర్లు ఇకపై వీటిని ఫోన్‌పేలో UPIకి లింక్ చేయవచ్చు. దీంతో మర్చంట్లకు ఎప్పటికప్పుడు సజావుగా పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది. ఈ ఫీచర్ వల్ల లక్షలాది మర్చంట్ల వద్ద కస్టమర్లు తాము చేసే కొనుగోళ్లకు సౌకర్యవంతంగా పేమెంట్లు చేయగలరు. అంతేగాక స్వల్పకాలిక క్రెడిట్ సౌలభ్యాన్ని వినియోగించుకుని, వాళ్ల నెలవారీ ఖర్చులను మెరుగ్గా మేనేజ్ చేసుకోగలుగుతారు. అందుకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ యూపీఏ పరిధిని విస్తరించింది.

నెట్‌వర్క్ మెరుగుదలకు విఐ పెట్టుబడులు

నవతెలంగాణ : తెలంగాణలోని తమ వినియోగదారులకు డేటా స్పీడ్, కవరేజ్‌ను పెంచే దిశగా నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై భారీగా పెట్టుబడులు పెడుతున్నట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. రాష్ట్రంలోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 4,000 పైచిలుకు సైట్లలో ఎల్‌టిఇ 2500 ఎంహెచ్‌జడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జడ్ నుంచి 20 ఎంహెచ్‌జడ్‌కు అప్‌గ్రేడ్ చేసినట్లు విఐ తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ ఆనంద్ డానీ తెలిపారు.

రన్ ఆఫ్ కచ్ లో తన నైపుణ్యం నిరూపించిన ద ఇంటిలిజెంట్ సీయూవీ, ఎంజి విండ్సర్

నవతెలంగాణ-హైదరాబాద్: జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం- ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (CUV) గుజరాత్ లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్ లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారతదేశపు మొదటి CUV-ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించింది మరియు ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44oCకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్ఠతను వెల్లడించింది.

శిఖం భూములపై 'రియల్' కన్ను

బఫర్‌జోన్‌లో బంగ్లాలు..

- కేసరి సముద్రంలో నిర్మించిన 33 ఇండ్ల గుర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 64 ఆక్రమణలు
- కోర్టు ఆదేశాలు బేఖాతర్
- హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు డిమాండ్స్

శిఖం భూములపై కన్నేసిన రియల్ మాఫియా చేయని ఆగడాలంటూ లేవు. ముందుగా కొంత స్థలం కొనుగోలు చేశాక.. క్రమంగా మొత్తం కుంట/చెరువునే మాయం చేస్తున్నారు. మొదట బఫర్‌జోన్ సమీపంలో 500 గజాల జాగాను కొనుగోలు చేస్తారు.. ఆ తర్వాత చెరువులో నీరు నిల్వకుండా తూమును రాత్రిపూట మరోకంట పడకుండా జేసీబీలతో ధ్వంసం చేస్తారు.. చెరువులో నీరు నిల్వకుండా చేసి శిఖం భూమి మొత్తాన్ని ప్లాట్లుగా మార్చుతారు.. మొదట కొనుగోలు చేసిన సర్వే నంబరుకు బై నంబరు వేసి భూములను అమ్మేసి సొమ్ము చేసుకుంటారు. ఇలా చేసిన ప్లాట్ల నిర్మించినవే నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం బఫర్‌జోన్‌లో 33 ఇండ్లు. మహబూబ్‌నగర్ పెద్ద చెరువుల కబ్జా చేసి 64, వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో 50 ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు, బంగ్లాలు, ఆవాసాలు, బేకరీలు, పాఠశాలలు నిర్మించారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్న కూల్చివేతల మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాల శిఖం భూములు అన్యాక్రాంతం నుంచి బయటపడతాయని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిమాండ్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ చెరువు శిఖం 2800 ఎకరాలు ఉంటుంది. స్థిరీకరించని ఆయకట్టు 5వేల ఎకరాలు. సుమారు 3వేల మంది రైతులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. తాడూరు, మల్యాపూర్, ఎండబెట్ల, పుల్జాల, తాళ్లపల్లి, నడిగడ్డ, కార్వంగ, జమిస్తాపూర్, గగ్గలపల్లి గ్రామాల్లో ఈ సాగు భూములున్నాయి. చెరువు స్థలం ఆక్రమణకు గురవడం వల్ల నీరు నిల్వ ఉండటం లేదు. దాంతో ఆయకట్టు సాగుకు నీరందడం లేదు. కేసరి సముద్రంలో శిఖం భూముల్లో 33 ఆవాసాలు నిర్మించుకున్నట్టు అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇందులో ప్రధానంగా ఎండబెట్ల గ్రామ సమీపాన బఫర్‌జోన్‌లో విల్లాను నిర్మించారు.. దీనికి రూ.50 కోట్లకు పైగానే ఖర్చు చేశారు. ఇక్కడ స్విమింగ్‌పూల్, పార్కింగ్‌తో పాటు రహస్య కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. వర్షాకాలంలో విల్లా చుట్టూ నీరు చేరుతుంది. అయితే, నీరు విల్లా సమీపానికి రాకుండా ఇనుప రాడ్లతో చుట్టూ సిమెంటు ప్రహరీ నిర్మించుకున్నారు. వరద ఎంత వచ్చినా.. ఇంటి వరకు చేరకుండా మట్టిపోశారు. దాంతోపాటు అలుగు తగ్గిస్తే శాశ్వతంగా నీటి సమస్య ఉండదని రాత్రిపూట జేసీబీలతో ఉయ్యాలవాడ దగ్గర ఉన్న అలుగును ధ్వంసం చేశారు. ఇలా ఎకరాల కొద్దీ శిఖం భూములను ఆక్రమించుకోవడం వల్ల చెరువులో నీరు నిల్వకుండా బయటికి పారి డిండిలో కలుస్తోంది. కేసరి సముద్రంలోని నిర్మాణాలపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను మొత్తం కూల్చాలని ట్రిబ్యునల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే, నిర్మాణాల కూల్చివేతను ఆపడానికి కొందరు రియల్ వ్యాపారులు సామాన్య ప్రజానీకం చేత హైకోర్టులో కేసు వేయించారు. ఆక్రమణల వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి.

మహబూబ్‌నగర్ పెద్దచెరువు 96 ఎకరాల శిఖం ఉండగా.. ఇప్పుడు 50 ఎకరాలకు కుంచించుకపోయింది. నీరు బయటకు వెళ్లే కాల్వలు, అలుగులు పారే తూములు కబ్జాకు గురయ్యాయి. ఈ కారణంగా భారీ వర్షాలు వస్తే పట్టణానికి మునక తప్పదు. నెక్లెస్ పేరుతో మరో కట్ట నిర్మాణం చేయడంతో చెరువు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు హడావుడి చేసి నివేదికల పేరిట కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు 67లో ఉన్న చెరువు నేడు క్రమంగా కనుమరుగు అవుతోంది. చెరువు నుంచి వరద వచ్చి సమీపంలోని ఇండ్లను ముంచెత్తుతోంది. బఫర్‌జోన్‌లో 64 అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు అధికారులు నివేదికలు ఇచ్చినా.. మున్సిపల్ అధికారులు కూల్చేయాలంటున్నా.. పైఅధికారుల నుంచి స్పందన రావడం లేదన్న విమర్శలున్నాయి. కొందరు పెద్ద రియల్ మాఫియాకు చెందిన వారు బడానాయకుల చుట్టూ తిరుగుతూ నిర్మాణాలను కాపాడుకుంటున్నారు. ఇటీవల సుందరీకరణ పేరుతో ఆక్రమణలు సక్రమం చేసుకుంటున్నారు. ఇప్పటికీ కొందరు మట్టి, ఇసుక, సిమెంటుతో పాటు ఇండ్లను కూల్చిన మన్ను తెచ్చి చెరువులో పోసి ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ఇదంతా చూస్తూ అధికారులు నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను కాపాడాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

ఆక్రమణదారులను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ పెద్దచెరువు నామ రూపాలు లేకుండా పోయింది. పెద్దచెరువును ట్యాంకుబండ్ చేయడం మంచిదే అయినా.. ఆక్రమణలపై దృష్టి పెట్టలేదు. ఒకవైపు సుందరీకరణ పనులు జరుగుతుండగానే.. మరో వైపు ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలి. ముఖ్యంగా రియల్ మాఫియా అక్రమాలను కట్టడి చేయడం ద్వారానే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టవచ్చు.

ఎ. రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై

రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ రిహ్, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్దేశించిన అన్ని లక్ష్యాలను చేధించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

కాలుష్యపు కోరల్లో నగరాలు

- 2030 నాటికి 76 భారతీయ నగరాల్లో భారీగా వాయు కాలుష్యం..
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ అధ్యయనం

న్యూయార్క్ : దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నరేండ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్ఓ2, ఎన్ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు.

పేదలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దు

నవతెలంగాణ - హైదరాబాద్

వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌లో బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో కట్టిన ఇండ్లను ఖాళీ చేయించరాదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది. చట్ట ప్రకారం ఆ స్థలాల విషయంలో నిర్ణయం తీసుకునే వరకు పేదలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 2007-2023 మధ్యకాలంలో పేదలకు పట్టాలు ఇస్తే అందులో ఇండ్లు కట్టుకున్నారనీ, ఇప్పుడు అవి చెరువుల శిఖం భూమిలో ఉన్నాయనో, బఫర్ జోన్‌లో ఉన్నాయనో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయనో చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. ఒకరు పట్టాలు ఇవ్వడం, మరొక శాఖ కూల్చివేస్తామనడం సముచితంగా లేదన్నారు. బీపీఎల్ పథకం కింద రెవెన్యూ అధికారులు 2007-2023 మధ్య కాలంలో పేదలకు 30 నుంచి 60 గజాల జాగాలకు పట్టాలిచ్చారని పిటిషనర్ల తరపున వాదన వినిపించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ అంశాలపై సర్వే కూడా లేకుండా తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

ఇదే తరహాలో వరంగల్ కార్పొరేషన్‌లోని చిన్నవాడపల్లి నిర్మాణాలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పెద్ద సంఖ్యలో దాఖలైన పిటిషన్లను మరో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయంటూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జులై 25న ఇచ్చిన నోటీసులను పలువురు సవాలు చేశారు. పిటిషనర్లు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారనీ, ఇప్పుడు అధికారులు వచ్చి ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం అన్యాయమని పిటిషనర్ల వాదన. వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తి, పేదల గుడిసెలను కూల్చరాదని వరంగల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు. చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం పరిధిలో పిటిషనర్లు ఉన్నారని భావిస్తే వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాళ్ల వాదనలు వినాలనీ, ఆపై చర్యలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని కార్పొరేషన్‌కు ఆదేశించారు. విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

దళితులను ఆలయంలోకి రానివ్వని బీసీ కులస్తులు

- శివారు వెంకటాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి..
- గ్రామాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ
- తమకు న్యాయం చేయాలని పోలీసులతో బాధితుల మొర



నవతెలంగాణ-మర్కుక్

కాలం మారుతోంది.. అభివృద్ధిలో దేశం ముందుకు సాగుతోంది.. అయినా దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కొన్ని చోట్ల దళితుల ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటున్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తూ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దుర్గమ్మకు, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారు. వారిని ఆలయంలోకి వెళ్లనివ్వ కుండా బీసీ కులస్తులు అడ్డుకున్నారు.

శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడిని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని దళితులు దుర్గమ్మకు బోనాలు సమర్పించేందుకు రాగా, కొంత మంది బీసీ కులస్తులు అడ్డుకున్నారు. దుర్గమ్మ బోనాలు తీయొద్దని,గుళ్ళోకి ప్రవేశం లేదని రావొద్దని అన్నారు. దాంతో వారు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కులస్తుల ప్రజలు సమన్వయంతో ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ దేవతలకు కులాలతో సంబంధం లేకుండా అందరూ బోనాలు తీయొచ్చని, ఎవరైనా అడ్డుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, అందరూ శాంతియుతంగా, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామస్తులకు మంగళవారం మరోసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు.. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గవర్నర్ కోటగుళ్ల పర్యటన సందర్భంగా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో సుమారు 150మంది సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఇతర వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని గవర్నర్ పర్యటన ప్రొటోకాల్ ప్రకారం కొనసాగుతుందని గర్భాలయంలోకి ఎవరికీ అనుమతి ఉండదని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్లలో పారిశుధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఏపీవో రాజు, టీఏలు నవ్య, రాజశ్రీ శ్రావణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రష్యా దాడులతో ఉక్రెయిన్ అంతటా బ్లాక్‌అవుట్

మాస్కో : ఉక్రెయిన్ అంతటా పారిశ్రామిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున దీర్ఘ-శ్రేణి రష్యా వైమానిక దాడి ప్రారంభించింది. ప్రతిస్పందనగా రష్యాపై దాడులు కొనసాగిస్తానని కీవ్ ప్రతిజ్ఞ చేసింది. ఉక్రేనియన్ వైమానిక రక్షణ దళాల ప్రకారం, వివిధ రకాల డ్రోన్లు, క్షిపణులతో దాడి సోమవారం తెల్లవారుజామున ప్రారంభించబడింది. రష్యా సైన్యం ఆ రోజు తర్వాత ఆపరేషన్‌ను ధృవీకరించింది. ఇది అన్ని ఉద్దేశించిన లక్ష్యాలను ఛేదించిందని నివేదించింది. రష్యా దేశవ్యాప్తంగా ఉన్న క్లిష్టమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటోంది. జాపోరోజీ ప్రాంతంలోని కీవ్-నియంత్రిత భాగాన్ని నిర్వహించే ఇవాన్ ఫెడోరోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు. అత్యవసర షట్‌డౌన్‌ల కారణంగా బ్లాక్‌అవుట్‌లు సాధ్యమే. కీవ్‌లో మేయర్ విటాలి క్లిట్‌ష్కో ఉక్రేనియన్ రాజధానిలో విద్యుత్ సరఫరాకు అంతరాయాల గురించి, జాతీయ గ్రిడ్‌తో ఉన్న సమస్యల గురించి ప్రకటించాడు. ఇంధన మంత్రి జర్మన్ గలుషెంకో పరిస్థితిని కష్టతరమైనదిగా వర్ణించాడు.



గ్రిడ్ ఆపరేటర్ దానిని ఎదుర్కోవటానికి అత్యవసర బ్లాక్‌అవుట్లను అనివార్యం చేసిందని ధృవీకరించాడు. ఇంతలో, ప్రధాన మంత్రి డెనిస్ ష్మిగల్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లోని 15 ప్రాంతాలను రష్యా దాడులు ప్రభావితం చేశాయని, రష్యా లోపల లోతైన దాడులకు కీవ్ తమ ఆయుధాలను ఉపయోగించటానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పాశ్చాత్య ఆయుధ దాతలను కోరాడు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ డిపోలకు వ్యతిరేకంగా డ్రోన్ దాడులకు కీవ్ చేసిన ప్రచారానికి ప్రతిస్పందిస్తూ వసంతకాలంలో మాస్కో ఉక్రేనియన్ పవర్ ప్లాంట్లపై దాడి చేయడం ప్రారంభించింది. ఉక్రేనియన్ ఆయుధ ఉత్పత్తిని, ఫ్రంట్‌లైన్‌లో కొత్త దళాలను మోహరించే సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. సోమవారం విజయవంతమైన హిట్‌లను ఉక్రేనియన్ అధికారులు ధృవీకరించారు. లుట్స్క్ మేయర్ అయిన ఇగోర్ పోలిష్‌చుక్, మౌలిక సదుపాయాల లక్ష్యానికి నష్టాన్నినివేదించాడు. పోల్టావా రీజియన్ అధిపతి ఫిలిప్ ప్రోనిన్ కూడా విద్యుత్ సరఫరాలో అత్యవసర అంతరాయాన్ని ధృవీకరించాడు. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చీఫ్-ఆఫ్-స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించాడు. ఆదివారం రాత్రి కీవ్ రష్యాలోని సరాటోవ్, ఎంగెల్స్ నగరాలపై సుదూర దాడులను ప్రారంభించింది. యారోస్లావల్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉక్రేనియన్ డ్రోన్ కూడా అడ్డగించబడిందని గవర్నర్ మిఖాయిల్ యెవ్రేవ్ చెప్పాడు. ఉక్రేనియన్ డ్రోన్‌లు దేశంలోని వివిధ ప్రాంతాలలో 20కి పైగా అడ్డగించబడ్డాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, ఉక్రెయిన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున సరిహద్దు చొరబాట్లను ప్రారంభించింది. ఆ చొరబాటు సమర్థవంతంగా నిలిపివేయబడిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కీవ్ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారంతటా భారీ ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్నారు.

రికార్డు స్థాయిలో 9.31 మిలియన్ సందర్శకులను స్వాగతించిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్: దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం (డీఈటీ) ప్రచురించిన డేటా ప్రకారం, జనవరి నుండి జూన్ 2024 వరకు 9.31 మిలియన్ల మంది అంతర్జాతీయ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. 2023 మొదటి అర్ధభాగంలో వచ్చిన 8.55 మిలియన్ల పర్యాటకుల కంటే ఇది 9శాతం ఎక్కువ. 2023లో దుబాయ్ ను మొత్తం మీద 17.15 మిలియన్ల అంతర్జాతీయ యాత్రికులు సందర్శించారు. 2024లో అంతకు మించిన సంఖ్యలో సందర్శకులు రానున్నారని అంచనా. ఈసందర్భంగా దుబాయ్ కార్పోరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... వినూత్నమైన, విలక్షణమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవాలు, ఆకర్షణలతో మరింత ఉన్నత ప్రమాణాలను అభివృద్ధి చేయటం ద్వారా దుబాయ్ పర్యాటకులను ఆకర్షించటంలో ముందంజలో ఉందన్నారు. దుబాయ్ తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా నిలపడానికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రెండు ఆవిష్కరణలు ప్రకటించిన బంధన్ బ్యాంక్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ మహిళల కోసం అవని పేరిట ప్రత్యేక సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించింది. అలాగే ఎంటర్ ప్రైజ్వ్యాప్తంగా వినూత్న మైన బంధన్ బ్యాంక్ డిలైట్స్ లాయల్టీ ప్రోగ్రాంను కూడా బ్యాంకు ఆవిష్కరించింది. ఈ ప్రోగ్రాం కింద కస్టమర్లు, డిలైట్ పాయింట్స్ పేరిట రివార్డ్ పాయింట్లను పొందవచ్చు. అలా పోగుపడిన డిలైట్ పాయింట్లను తమ కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రత్యేక ఆఫర్లను కూడా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా బంధన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మధ్యంతర) రతన్ కేశ్ మాట్లాడుతూ.... బంధన్ బ్యాంక్ ఒక యూనివర్సల్ బ్యాంక్గా మారి తొమ్మిదేళ్లవు తోందన్నారు. ఈ వ్యవధిలో వివిధ వర్గాల కస్టమర్ల అవసరాలను తీర్చేలా తమ ప్రోడ కుల శ్రేణిని పటిష్టపర్చుకున్నామన్నారు.